

# జనం కోసం జేపి
# సురాజ్యయాత్ర

# నెక్స్ట్ ఏంటి?

## యువత కోసం జెపి

లోక్‌సత్తా
ప్రజలే ప్రభువులు

YBI
Youth for Better India



ఇంజనీరింగ్, డిగ్రీ, పీజీ, డిప్లొమా,
చదువు ఏదైనా మనం ఎదుర్కొనే ప్రశ్న **నెక్స్ట్ ఏంటి ?** అని ..
చదువు అయిపోయాక ఏం చేస్తావ్ అని

జాబ్ చేస్తాననో, బిజినెస్ చేస్తాననో చెప్పేయడం ఈజీనే..
ఈ కాంపిటేషన్ యుగంలో జాబ్ కొట్టడం లేదా సొంతంగా వ్యాపారం చేసి
ఎదగడం అంత ఈజీ కాదని మనకి తెలుసు..

ఇప్పుడున్న స్థాయి డిగ్రీలతో 80% మంది యూత్ కి జాబ్ రావడం,
ముద్ర యోజనలు ఎన్నున్నా వ్యాపారంలో మనదైన ముద్రవేయడం
అంత ఈజీ కాదు.

నెలకి 10 లక్షలమంది నిరుద్యోగులు తయారవుతున్న మనదేశంలో
పోటీ తట్టుకుని ఉపాధి పొందడమే పెద్ద సమస్య అనుకుంటే
రోబోలు, కృత్రిమ మేధస్సు, త్రీ డీ ప్రింటింగ్ వంటివి వచ్చేస్తుండడం తో
నిరుద్యోగ సమస్య ఇంకా పెరుగుతోంది.

ఇంజనీరింగ్ చదివి కూడా ఉపాధి హామీ కూలీలు గానో,
చదువుతో ఏమాత్రం సంబంధం లేని పనిలోనో మిగిలిపోతున్న
దుస్థితిని మనం ఇప్పుడు చూస్తున్నాం.

ఉద్యోగం లేని వారికి ఉపశమనం కోసం కల్పించిన ఉపాధి హామీ కానీ
నిరుద్యోగ భృతి వంటి పథకాలు కానీ... తాత్కాలికమే.
అవేమీ శాశ్వతంగా మన సమస్యని తీర్చలేవు, ఎదిగే అవకాశం ఇవ్వలేవు

కాబట్టి మనకి మంచి ఉద్యోగం లేదా ఉపాధి దొరకాలి అంటే
ప్రభుత్వ విధానాలు మారాలి. మన విద్యా వ్యవస్థని ప్రక్షాళన చేయాలి.

ఉరకలెత్తే ఉత్సాహం, మనదేశం గొప్పగా ఎదగాలనే ఆదర్శం మన సొంతం..
మన సత్తాని, మన ఆదర్శాలని గనుక సమాజసేవతో ముడిపెట్టి,
జస్ట్ ఎమోషన్స్ కాకుండా కాస్త లోతైన ఆలోచనతో
మన చుట్టూ ఉన్న సమస్యలపై పనిచేయడం నేర్చుకుంటే ..
మన ప్రభుత్వాల విధానాల్ని మార్చవచ్చు,
స్థానికంగా కొత్త ఉపాధి అవకాశాలు కూడా సృష్టించుకోవచ్చు.

* మనం భవిష్యత్తులో ఎదుర్కొనబోయే సవాళ్లు ఏంటి?
* మనకి ఉద్యోగ లేదా ఉపాధి అవకాశాలు పెరగాలంటే ప్రభుత్వాలు ఎలాంటి విధానాలు రూపొందించాలి?
* మనం ప్రభుత్వాలని ఏం డిమాండ్ చేయాలి?
* సామాజిక, స్థానిక నాయకులుగా మనం ఎలా ఎదగాలి?

ఇవన్నీ ..
ఎన్నికల రాజకీయాల కి అతీతంగా చర్చించడానికి,
లోక్ సత్తా వ్యవస్థాపకులు డా.జయప్రకాష్ నారాయణ్
మన కాలేజ్ కి, మన పట్టణానికి వస్తున్నారు.

మన సమస్యలు తెలుసుకోవడం కోసం,
మనతో చర్చించడం కోసం, అందరికీ ఆమోదయోగ్యమైన
వెంటనే అమలు చేయగల పరిష్కారాలు సాధించడానికి,
మనతో కలిసి మార్పు కోసం పోరాడడానికి మన దగ్గరికి వస్తున్నారు.

**జనం కోసం జెపి చేస్తున్న ఈ సురాజ్య యాత్రలో పాల్గొందాం.**
**మంచి మార్పుకి పునాది వేద్దాం.**



# జెపి తో కనెక్ట్ అవండి

మన సమస్యల పరిష్కారం కోసం పార్టీలకి అతీతంగా,
చర్చలు కార్యక్రమాల్లో మున్ముందూ భాగమవుదాం...
మార్పుని సాధించుకుందాం....

లోక్ సత్తా వ్యవస్థాపకులు డా. జయప్రకాష్ నారాయణ్ గురించి ప్రత్యేకించి పరిచయం అక్కర్లేదు. సామన్య మధ్యతరగతి కుటుంబం లో పుట్టి, దేశానికి సేవ చేయాలనే ఆలోచనతో వైద్యవృత్తిని వదిలి IAS కు వచ్చారు. 16 ఏళ్ళు IAS అధికారిగా నభూతో అన్నట్లు తెలుగునాట పలు జిల్లాలలో సేవలు అందించారు.

విశాఖ స్టీల్ ప్లాంట్ లో 8,000 మంది నిర్వాసితులకు శిక్షణనిప్పించి ఉద్యోగాలు అందించటం నుంచి ప్రకాశం జిల్లాలో రెండు లక్షల ఎకరాలకు పైగా, ఎకరాకు కేవలం రూ.2,000తో సాగునీరు అందించటం వంటి వాటి దాకా, అసమాన విజయాలను సాధించి చూపారు. ఎంత నిజాయితీ, సామర్ధ్యం ఉన్నా, వ్యవస్థ సక్రమంగా లేనందున 20 శాతం ఫలితాలను మాత్రమే సాధించగలుగుతున్నానని భావించి, 80 శాతం ఫలితాలను సాధించే వ్యవస్థ నిర్మాణం కోసం ఐఏఎస్ కు రాజీనామా చేసి రాజకీయ, పాలనా సంస్కరణల కోసం లోక్ సత్తా ఉద్యమాన్ని ప్రారంభించారు. ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలం కూడా తీసుకోని ప్రజల కలెక్టర్ జేపీ. పెన్షన్ గురించి కూడా ఆలోచించకుండా పదవికి రాజీనామా చేశారు.

పార్లమెంటులో ఒక్క సభ్యుడు కూడా లేకుండా లోక్ సత్తా ఉద్యమం ద్వారా దాదాపు 16 పెద్ద సంస్కరణలను సాధించారు. విద్యను, ఆరోగ్యాన్ని, రాజకీయానికి కేంద్రబిందువు చేయడానికి పునాది వేశారు. ఇప్పటి దాకా రెండు లక్షల మంది యువతీ యువకులకు ప్రజాస్వామ్య సంస్కరణలపై ఫౌండేషన్ ఫర్ డెమొక్రాటిక్ రిఫార్మ్స్(F.D.R), లోక్ సత్తా ద్వారా శిక్షణనిచ్చారు. పెట్రోల్ బంకుల్లో కల్తీలను అరికట్టడం దగ్గర్నుంచి ఉన్నత న్యాయస్థానాల్లో జడ్జీల నియామకాల వరకూ, గత 20 ఏళ్లుగా ఉద్యమకారునిగా, పార్టీపరంగా, పార్టీలకతీతంగా జేపీ చేసిన కృషి వల్ల ఈ దేశానికి కొన్ని లక్షల కోట్ల లాభం చేకూరింది. <u>2జీ స్కామ్ లో లైసెన్సులు రద్దు చేయించి, వేలం పద్ధతి తేవడం వలనే కనీసం రూ.4 లక్షల కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరింది.</u> రైతులు, యువత, మహిళలు, బీసీలు, దళితులు అపారంగా లాభపడ్డారు. లోక్ సత్తా కృషి, సాధించిన విజయాల గురించి సంస్థ ప్రచురణల్లో, ఈ వెబ్ సైట్లలో చదవచ్చు.

www.fdrindia.org, www.youthforbetterindia.com

మన సమస్యల పరిష్కారం కోసం, అందరికీ ఎదిగే అవకాశాలను కల్పించటం కోసం, మనదేశాన్ని గొప్ప దేశంగా నిలపడం కోసం, అవినీతి, పేదరికం, వివక్ష లేని సమాజం కోసం, 'యూత్ ఫర్ బెటర్ ఇండియా' కార్యక్రమాల్లో తప్పక పాల్గొనండి. వివరాలకు..

www.facebook.com/jploksatta www.twitter.com/jp-loksatta

**మనం కాకపోతే ఇంకెవరు? ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు?**

**407, Tulips Apartment, Opp Erramanzil, Hyderabad**